ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

Registered No : APTEL/25/A0818

# ఇది కద నిజం

సామాన్యుని సమస్యలపై నిత్యం పోరాడే ఆయుధంగా.. జాతీయ తెలుగు దిన పత్రిక

ఇది కద నిజం
మీ ప్రాంతంలో జరుగుతన్న అవినీతిని బయటపెట్టాలని ఉందా..
నిజాన్ని నిర్భయంగా చెప్పాలని ఉందా..
సంచలన కథనాలకు కేరాఫ్‌గా నిలిచిన ఇది కద నిజం
విలేఖరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో సంచలనంగా దూసుకెళ్తున్న
ఇది కద నిజం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు
తెలంగాణ రాష్ట్రంలోని జిల్లాలు, నియోజకవర్గాల
వారిగా విలేఖరులు కావలెను..
6300490170-9848983329
www.edikadanijam.com
Edikadanijam@gmail.com
No Monthly Targets
* terms and conditions apply

శుక్రవారం 06-03-2026 | పేజీలు : 4 | వెల : 2/- | సంపుటి :1 | సంచిక : 267 | www.edikadanijam.com | ఎడిటర్ : బాలరాజ్ గౌడ్

## మిడిల్ ఈస్ట్ యుద్ధం.. దేశవ్యాప్తంగా పెట్రోల్ బంకుల వద్ద భారీ క్యూ


2 లో

న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం): పశ్చిమాసియాలో ఇరాన్ – ఇజ్రాయెల్ మధ్య యుద్ధం తీవ్ర స్థాయికి చేరుకుంది. కాగా ఈ వార్ దాని ప్రభావం అంతర్జాతీయ చమురు సరఫరాపై పడుతుందనే వార్తలు సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారమవుతున్నాయి. ముఖ్యంగా పెట్రోలు, డీజిల్ కొరత ఏర్పడుతుందనే భయంతో జనం పెట్రోల్ బంకులవైపు పరుగులు తీసేలా చేస్తోంది. నిన్న తెలంగాణలోని హైదరాబాద్ లో పెట్రోల్ బంకుల వద్ద జనం భారీగా క్యూ కట్టగా.. నేడు అదే సీన్ మహారాష్ట్రలోనూ రిపీట్ అయింది. గురువారం మహారాష్ట్రలోని పర్భణి, ఛత్రపతి సంభాజీ నగర్ వంటి నగరాల్లో వాహనదారులు పెట్రోలు బంకుల ప్రజలు భారీ క్యూలో నిలబడిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

భవిష్యత్తులో ఇంధన ధరలు భారీగా పెరగవచ్చని, లేదంటే సరఫరా పూర్తిగా నిలిచిపోవచ్చనే తప్పుడు ప్రచారాలను నమ్మి, ప్రజలు తమ వాహనాల్లో ఇంధనాన్ని నింపుకునేందుకు పోటీ పడుతున్నారు. అయితే ఈ గందరగోళంపై పెట్రోలు డీలర్ల సంఘాలు మరియు ప్రభుత్వ యంత్రాంగం తక్షణమే స్పందించాయి. దేశంలో ప్రస్తుతం ఎటువంటి ఇంధన కొరత లేదని, సరఫరా వ్యవస్థ అత్యంత సాధారణంగా కొనసాగుతోందని వారు స్పష్టం చేశారు. కేవలం వదంతులను నమ్మి అనవసరంగా ఆందోళన చెందవద్దని, బంకుల వద్ద రద్దీ పెంచడం వల్ల ఇతరులకు ఇబ్బందులు కలుగుతాయని విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాజ్యసభకు వెళ్లాలనేది నా కోరిక
### సీఎం నితీష్ కుమార్ సంచలన ప్రకటన



న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం): బిహార్ సీఎం నితీష్ కుమార్ సంచలన ప్రకటన చేశారు. తాను పార్లమెంట్ జీవితంలోకి అడుగు పెట్టబోతున్నట్లు ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన తన ట్వీట్‌లో "గడిచిన రెండు దశాబ్దాలకు పైగా బిహార్ ప్రజలు తనపై చూపిన నమ్మకం, మద్దతుకు కృతజ్ఞతలు. ప్రజల మద్దతుతోనే బిహార్‌కు పూర్తి నిష్ఠతో సేవ చేయగలిగాను, ఆ బలంతోనే నేడు రాష్ట్రం అభివృద్ధి, గౌరవంలో కొత్త శిఖరాలను తాకుతోంది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నానని రాసుకొచ్చారు.

అలాగే తన పార్లమెంటరీ జీవితం ప్రారంభం నుండి.. బిహార్ శాసనమండలిలోని రెండు సభలతో పాటు పార్లమెంటులోని రెండు సభలకు ప్రాతినిధ్యం వహించాలనే కోరిక తన మనసులో ఉందని నితీష్ కుమార్ ఈ సందర్భంగా వెల్లడించారు. ఆ క్రమంలోనే ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో రాజ్యసభ సభ్యుడిగా వెళ్లాలని తాను భావిస్తున్నట్లు స్పష్టం చేశారు.

తాను రాజ్యసభ కు వెళ్లినప్పటికీ బిహార్ ప్రజలతో తన సంబంధం భవిష్యత్తులోనూ ఇలాగే కొనసాగుతుందని ఆయన హామీ ఇచ్చారు. "వికసిత బిహార్" నిర్మాణంలో తన సంకల్పం మారదని, రాష్ట్రంలో ఏర్పడబోయే కొత్త ప్రభుత్వానికి తన పూర్తి సహకారం, మార్గదర్శకత్వం ఎప్పుడూ ఉంటాయని నితీష్ కుమార్ తన ట్వీట్‌లో పేర్కొన్నారు. దీంతో గత రెండు రోజుల నుంచి నితీష్ కుమార్ రాజ్య సభ కు వెళ్తున్నారనే వార్తలు నిజమయ్యాయి.

## ఈ నెల 13న ఏపీ కేబినెట్ భేటీ


2 లో

## ఇన్‌స్టా లవ్.. తల్లి బంగారం అమ్మ ప్రియుడికి గిఫ్ట్


2 లో

## ట్రంప్ సర్కార్‌కు ఎదురుదెబ్బ..
### టారిఫ్‌లు వెనక్కి ఇచ్చేయాలని కోర్టు ఆదేశం


2 లో

## ఏపీ శాసన మండలి.. టీడీపీ చైర్మన్ తొలగింపునకు వైసీపీ వాయిదా తీర్మానం!



2 లో

## మూడో ప్రపంచ యుద్ధం ముంగిట
### అమెరికా అణు క్షిపణి ప్రయోగం వెనుక అసలు రహస్యం!


2 లో

న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం): అంతర్జాతీయ రాజకీయాల్లో ప్రస్తుతం నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో అమెరికా జరిపిన అణు క్షిపణి పరీక్ష ప్రపంచవ్యాప్తంగా పెను సంచలనం సృష్టిస్తోంది. మిడిల్ ఈస్ట్ దేశాల్లో ఇజ్రాయెల్, ఇరాన్ మధ్య గత ఆరు రోజులుగా భీకర యుద్ధం కొనసాగుతున్న తరుణంలో, అమెరికా తన అత్యంత శక్తివంతమైన ఖండాంతర అణు క్షిపణి 'మినిట్‌మ్యాన్-3' ని పరీక్షించడం సంచలనంగా మారింది. కాలిఫోర్నియా తీరంలోని వాండెన్‌బర్గ్ స్పేస్‌ఫోర్స్ బేస్ నుంచి మార్చి 3, మంగళవారం రాత్రి 11 గంటలకు నిర్వహించిన ఈ ప్రయోగం విజయవంతమైందని అమెరికా ఎయిర్‌ఫోర్స్ గ్లోబల్ స్ట్రైక్ కమాండ్ అధికారికంగా ప్రకటించింది. కేవలం క్షిపణిలోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించేందుకే ఈ ప్రయోగాన్ని చేపట్టామని అమెరికా చెబుతున్నప్పటికీ, దీని వెనుక ఇరాన్‌కు ఒక పరోక్ష హెచ్చరిక ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆయుధాలు లేని ఈ క్షిపణి పసిఫిక్ మహాసముద్రంలోని మార్షల్ ఐలాండ్స్‌లో ఉన్న లక్ష్యాన్ని అత్యంత కచ్చితత్వంతో ఛేదించినట్లు యూఎస్ స్పేస్‌ఫోర్స్ వెల్లడించింది. ఆరు రోజుల నుంచి ఇరాన్ ఎక్కడా తగ్గకుండా పోరాడుతున్న సమయంలో అమెరికా తన అణు సామర్థ్యాన్ని ప్రదర్శించడం గమనార్హం.

యుద్ధం ముగించేందుకేనా?

ఈ పరీక్షా వివరాలు బయటకు రాగానే అంతర్జాతీయ మీడియాలో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. ముఖ్యంగా ఆరు రోజులుగా సాగుతున్న యుద్ధాన్ని త్వరగా ముగించడానికి అమెరికా అణు దాడులకు ఏమైనా సిద్ధమవుతోందా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఎందుకంటే, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ఒకవైపు, ఇజ్రాయెల్-ఇరాన్ ఉద్రిక్తతలు మరోవైపు ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో ఇటువంటి క్షిపణి ప్రయోగాలు శత్రుదేశాలకు శక్తివంతమైన సంకేతాలను పంపుతాయి.

## డీఎంకే, ఏఐఏడీఎంకేలపై టీవీకే చీఫ్ విజయ్ నిప్పులు!

- రాజకీయ కుట్రలు జరుగుతున్నాయని విమర్శ
- తంజావూరు సభలో ఘాటు వ్యాఖ్యలు
- రైతు కుటుంబాలకు విద్యా హామీ సంక్షేమంపై టీవీకే ఫోకస్
- తమిళనాడు రాజకీయాల్లో కొత్త చర్చ


2 లో

## మరోసారి అకాల వర్షాల గండం.. ఈ నెల 18 తర్వాత రాష్ట్రంలో భారీ వర్షాలకు అవకాశం!


2 లో

## మూడు నెలల రేషన్ ఒకేసారి
### దళారుల కన్ను సన్నబియ్యంపైనే!


మిగతాది 2 లో

- రేవంత్ సర్కారు సన్నబియ్యం పంపిణీ
- అక్రమ వ్యాపారం: బ్లాక్ మార్కెట్ వ్యాప్తి
- రాష్ట్రవ్యాప్తంగా పెద్ద మొత్తంలో సరఫరా
- రేషన్ నిల్వ సమస్యలు మరియు ఇబ్బందులు
- బ్లాక్ మార్కెట్‌కు అడ్డుకట్టలు
- సాంకేతిక సవాళ్లు మరియు పరిష్కార మార్గాలు

**న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం):** కేంద్ర ప్రభుత్వం వేసవి ఎండల కారణంతో పేదలకు మూడు నెలలకు సంబంధించి రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేయాలని రాష్ట్రాలకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఇది దళారులకు వరంగా మారిందనే టాక్ వినిపిస్తోంది. ఒక లబ్ధిదారుకు ఒకేసారి 18 కిలోల చొప్పున పంపిణీ చేయనుండటంతో పెద్దమొత్తంలో కొనుగోలు చేసేందుకు బ్రోకర్లు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మరోవైపు దేశంలో ఎక్కడా లేని విధంగా రేవంత్ సర్కారు దొడ్డు బియ్యం స్థానంలో సన్నబియ్యం పంపిణీ చేస్తోంది. ఇందుకోసం ఏటా రూ. 18 వేల కోట్లు ఖర్చు చేసి ధాన్యం కొంటోంది. అయితే సన్నబియ్యం సైతం అడ్డదారిలో బయటి మార్కెట్‌లోకి వెళ్తోంది. గత ఆరు నెలలుగా విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో 1500 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యం పట్టుబడింది. కేసులు నమోదు చేసినా సులభంగా డబ్బు సంపాదించే మార్గం కావడంతో అక్రమ వ్యాపారం యథేచ్ఛగా సాగుతోంది.

## యుద్ధం వేళ ఇరాన్ కీలక ప్రకటన

- చమురు దిగుమతిపై భారత్‌కు బిగ్ రిలీఫ్
- యూఎస్, ఇజ్రాయెల్ నౌకలకు నో ఎంట్రీ
- ప్రపంచ చమురు రవాణాలో కీలక మార్గం
- యుద్ధ ప్రభావంతో ఆందోళనలు


2 లో

## కాంగోలో ఘోర ప్రమాదం
### కొండచరియలు విరిగిపడి 200 మంది దుర్మరణం


2 లో

## తెలంగాణలో రాజ్యసభ ఏకగ్రీవం!..
### జాక్ పాట్ కొట్టిన కాంగ్రెస్

- అభిషేక్ మను సింఘ్వీకి మరోసారి అవకాశం
- వేం నరేందర్ రెడ్డి ఎన్నిక లాంఛనం
- స్వతంత్ర అభ్యర్థి నామినేషన్ తిరస్కరణ అవకాశం
- నేడు నామినేషన్ల స్క్రూటినీ
- పోటీ నుంచి బీఆర్ఎస్ దూరం


2 లో

## రంగుల పండుగలో రాక్షసత్వం
### నాలుగేళ్ల మనవడిపై వేడి నీళ్లు పోసిన మహిళ


2 లో

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
శుక్రవారం 06-03-2026

# యుద్ధం వేళ ఇరాన్ కీలక ప్రకటన

న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం): ప్రపంచ దేశాలకు చమురు సహా ఇతర ముఖ్యమైన వస్తురవాణా మార్గంగా ఉన్న హోర్ముజ్ జలసంధి విషయంలో ఇరాన్ కీలక ప్రకటన చేసింది. ఈ జలసంధిని నియంత్రించే అధికారం మాకు ఉందని స్పష్టం చేసింది. తాజా పరిస్థితుల దృష్ట్యా అన్ని దేశాలకు చమురు సరఫరా నిలిపివేయాలనుకోవడం లేదని కేవలం యూఎస్, ఇజ్రాయెల్, యూరప్ వెళ్లే నౌకలకు మాత్రం ఈ మార్గంలో వెళ్లనివ్వబోమని మిగతా దేశాలకు రవాణాకు అనుమతి ఇస్తామని పేర్కొంది. ఇరాన్ చేసిన తాజా ప్రకటనతో భారత్ సహా పలు దేశాలకు భారీ ఊరటగా మారనుంది.

20 శాతం రవాణా ఇక్కడి నుంచే: ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా ప్రారంభించిన యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధిని ఇరాన్ ఇటీవల మూసివేసింది. ప్రపంచ చమురు రవాణాలో 20 శాతం ఈ జలసంధి ద్వారానే జరుగుతుంది. ఇటువంటి అత్యంత ప్రాముఖ్యత కలిగిన మార్గాన్ని ఇరాన్ నిలిపివేసింది. తమ ఆదేశాలను ధిక్కరించి జలసంధి దాటేందుకు ప్రయత్నిస్తే అలాంటి నౌకలను పేల్చివేస్తామని ఇరాన్ హెచ్చరించింది. దీంతో వందలాది నౌకలు ఎక్కడికక్కడ సముద్రంలోనే నిలిచిపోయాయి. అయితే యుద్ధం మొదలై ఐదు రోజులు అవుతుండగా ఈ మార్గం మూసివేతతో ఆయా దేశాలు చమురు దిగుమతి విషయంలో ఆందోళనలు వ్యక్తం చేస్తున్నాయి. ఓ వైపు యుద్ధం తీవ్ర తరం అవుతుండగా దేశీయంగా మరో వైపు చమురు నిల్వలు క్రమంగా పడిపోతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ తీసుకున్న తాజా నిర్ణయం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకూ ఊరట కలిగించనుంది.

# “మూడో ప్రపంచ యుద్ధం ముంగిట అమెరికా అణు క్షిపణి ప్రయోగం వెనుక అసలు రహస్యం!

మొదటి పేజీ తరువాయి

ఈ మినిట్‌మ్యాన్-3 క్షిపణి వేల మైళ్ల దూరంలోని లక్ష్యాలను నిమిషాల వ్యవధిలో నాశనం చేయగలదు. యుద్ధాన్ని నియంత్రించడానికి లేదా తమ వ్యూహాత్మక ఆధిపత్యాన్ని చాటుకోవడానికి అమెరికా ఈ చర్యకు పూనుకుని ఉండవచ్చని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు.

ప్రపంచ దేశాల్లో ఆందోళన

కాగా అమెరికా వైమానిక దళం చేపట్టిన అత్యంత శక్తివంతమైన అణు బాలిస్టిక్ క్షిపణి ప్రయోగం కేవలం సాంకేతిక విన్యాసం మాత్రమే కాదు, ఇది ప్రపంచ దేశాలకు ముఖ్యంగా ఇరాన్ మరియు దాని మద్దతుదారులకు పంపిన బలమైన వ్యూహాత్మక హెచ్చరికగా రక్షణ నిపుణులు భావిస్తున్నారు. సాధారణంగా ఇటువంటి పరీక్షలు ముందుగానే నిశ్చయించిన షెడ్యూల్ ప్రకారం జరుగుతాయని అమెరికా స్పేస్ ఫోర్స్ సమర్థించుకుంటున్నప్పటికీ, మధ్యప్రాచ్యంలో యుద్ధం తీవ్రస్థాయికి చేరిన సమయంలో ఈ ప్రయోగం జరగడం యాదృచ్ఛికం కాదనిపిస్తోంది. ఈ క్రమంలో ఇరాన్ తన క్షిపణి దాడులతో వెనక్కి తగ్గకపోవడాన్ని గమనించిన అమెరికా, తన అణు సామర్థ్యం ఏ స్థాయిలో ఉందో ప్రదర్శించడం ద్వారా శత్రు దేశాల మనోధైర్యాన్ని దెబ్బతీయాలని చూస్తోంది. వేల మైళ్ల దూరాన్ని అతి తక్కువ సమయంలో చేరుకోగల ఈ క్షిపణి ప్రయోగం ద్వారా, అవసరమైతే ఏ క్షణంలోనైనా ప్రపంచంలో ఏ మూలన ఉన్న లక్ష్యాన్ని అయినా అమెరికా అణు ఆయుధాలతో ధ్వంసం చేయగలదని చాటిచెప్పినట్లయింది.

చరిత్ర చెబుతోంది ఇదే!

మరోవైపు, అణు దాడులకు అమెరికా సిద్ధమవుతోందా అనే అనుమానాలు బలపడటానికి గతంలో జపాన్‌పై జరిగిన హిరోషిమా, నాగసాకి దాడుల చరిత్రే కారణం. యుద్ధాలను త్వరగా ముగించడానికి లేదా శత్రువును లొంగదీసుకోవడానికి అణు ప్రయోగం ఒక అంతిమ ఆయుధంగా మారుతుంది. నేటి ఆధునిక కాలంలో అణు యుద్ధం అంటే అది కేవలం రెండు దేశాల మధ్య పోరు కాకుండా, మానవాళి మనుగడకే ప్రమాదంగా మారుతుంది కాబట్టి అమెరికా నేరుగా అణు దాడికి దిగుతుందని చెప్పలేం. కానీ, ఈ పరీక్ష నిర్వహించడం ద్వారా “మేము సిద్ధంగా ఉన్నాం” అనే సంకేతాలను రష్యా, చైనా, ఇరాన్ వంటి దేశాలకు పంపడం ద్వారా వాటిని ఒత్తిడిలోకి నెట్టడం అమెరికా అసలు వ్యూహం కావచ్చు. ఈ పరిణామం రాబోయే రోజుల్లో మధ్యప్రాచ్య యుద్ధ గమనాన్ని ఎలా మారుస్తుందో వేచి చూడాలి.

# ఈ నెల 13న ఏపీ కేబినెట్ భేటీ..

న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన ఈ నెల 13వ తేదీన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. అమరావతి సచివాలయంలోని మొదటి బ్లాక్‌లో ఉదయం 10:30 గంటలకు ఈ భేటీ ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది.. రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పరిపాలనా పరమైన కీలక అంశాలపై ఈ సమావేశంలో చర్చించి నిర్ణయాలు తీసుకోనున్నట్లు సమాచారం అందుతుంది.

కేబినెట్ సమావేశం నేపథ్యంలో, చర్చకు తీసుకురావాల్సిన అంశాలకు సంబంధించిన ప్రతిపాదనలను ఈ నెల 11వ తేదీ సాయంత్రం 4 గంటలకల్లా పంపాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ ప్రతిపాదనలను సాధారణ పరిపాలన శాఖలోని కేబినెట్ విభాగానికి చేరవేయాలని స్పష్టం చేశారు. గడువులోగా అన్ని వివరాలను సిద్ధం చేయాలని సీఎస్ నుంచి శాఖాధిపతులకు స్పష్టమైన ఆదేశాలు అందినట్లు సమాచారం అందుతుంది. రాష్ట్ర బడ్జెట్ సమావేశాల తర్వాత జరుగుతున్న మొదటి కేబినెట్ సమావేశం కావడంతో ప్రాధాన్యతను సంతరించుకుంది.

# డీఎంకే, ఏఐఏడీఎంకేలపై టీవీకే చీఫ్ విజయ్ నిప్పులు!



న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం): తమిళనాడు రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేయాలని భావిస్తున్న నటుడు, తమిళగ వెట్రి కళగ అధ్యక్షుడు విజయ్ చేసిన తాజా వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో సంచలనంగా మారాయి. డీఎంకే, ఏఐఏడీఎంకే వంటి బలమైన ప్రాంతీయ పార్టీలు తన రాజకీయ ఎదుగుదలను అడ్డుకోవడానికి ఏకమయ్యాయని విజయ్ తీవ్ర ఆరోపణలు చేసారు. విజయ్ వ్యాఖ్యలు రాబోయే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమీకరణాలను మార్చనున్నాయి.

రాజకీయ కుట్రలను ఛేదిస్తాం.. విజయ్

తమిళనాడు రాజకీయ ముఖచిత్రంలో కొత్త ప్రత్యామ్నాయంగా ఎదుగుతున్న తమ పార్టీని అణచివేయడానికి సంప్రదాయ రాజకీయ శక్తులు ఏకమయ్యాయని టీవీకే అధినేత విజయ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. తంజావూరులో జరిగిన భారీ బహిరంగ సభలో తన మద్దతుదారులను ఉద్దేశించి ప్రసంగించిన విజయ్.. దశాబ్దాలుగా రాష్ట్రాన్ని పాలిస్తున్న డీఎంకే, ప్రధాన ప్రతిపక్షం ఏఐఏడీఎంకే తన రాజకీయ ప్రస్థానాన్ని అడ్డుకునేందుకు లోపాయికారీ ఒప్పందాలతో కుట్రలు చేస్తున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో మార్పు కోరుకుంటున్న కోట్లాది మంది ప్రజల ఆకాంక్షలకు ప్రతిరూపంగా టీవీకే ఎదుగుతోందనే భయం ఈ పార్టీలలో మొదలైందని, అందుకే తనపై వ్యక్తిగత విమర్శలు, రాజకీయ దాడులకు దిగుతున్నారని విజయ్ మండిపడ్డారు. ప్రజలే తన బలమని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా రాజీలేని పోరాటం చేస్తానని ఆయన స్పష్టం చేశారు.

టీవీకే హామీల వర్షం

కేవలం రాజకీయ ఆరోపణలకే పరిమితం కాకుండా ఈ సభలో రైతులు, సామాన్య వర్గాలను ఆకట్టుకునేలా విజయ్ భారీ హామీలను ప్రకటించారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి వస్తే అన్నదాతల కుటుంబాలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముఖ్యంగా రెండు ఎకరాల లోపు భూమి ఉన్న చిన్నకారు రైతులు, అలాగే భూమి లేని వ్యవసాయ కార్మికుల పిల్లల విద్యా బాధ్యతను ప్రభుత్వమే తీసుకుంటుందని ఆయన ప్రకటించారు. ప్రాథమిక విద్య నుండి ఉన్నత విద్య వరకు అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరించడం ద్వారా రైతుల కుటుంబాల్లో వెలుగులు నింపడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. విద్య, వ్యవసాయం, సంక్షేమం అనే మూడు సూత్రాల ఆధారంగా తమ పార్టీ మేనిఫెస్టో ఉండబోతోందని, తమిళనాడులో సరికొత్త రాజకీయ శకానికి ప్రజలు మద్దతు తెలపాలని విజయ్ పిలుపునిచ్చారు.

# మిడిల్ ఈస్ట్ యుద్ధం.. దేశవ్యాప్తంగా పెట్రోల్ బంకుల వద్ద భారీ క్యూ

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం క్లారిటీ: ఇక భారత ప్రభుత్వం ఇంధన సరఫరా విషయంలో అత్యంత పకడ్బందీగా వ్యవహరిస్తోంది. అధికారుల సమాచారం ప్రకారం.. దేశంలో కొన్ని వారాలకు సరిపడా చమురు నిల్వలు సిద్ధంగా ఉన్నాయి. ఒకవేళ యుద్ధం కారణంగా ఇంధన సరఫరాలో ఏవైనా ఆటంకాలు ఏర్పడినా, ఇతర దేశాల నుండి దిగుమతులు చేసుకోవడానికి, వ్యూహాత్మక నిల్వలను వినియోగించుకోవడానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా చమురు రవాణాకు అత్యంత కీలకమైన ‘హోర్ముజ్ జలసంధి’ మూసివేయడంతో ఈ వదంతులు ఇంకా వేగంగా వ్యాపిస్తున్నాయని, అయితే అవన్నీ అసత్యాలను ప్రభుత్వం కొట్టి పారేసింది. ప్రస్తుతానికి పెట్రోలు బంకుల వద్ద బారులు తీరాల్సిన అవసరం లేదని, మార్కెట్‌లో లభించే సమాచారం కంటే ప్రభుత్వ అధికారిక ప్రకటనలనే నమ్మాలని సూచిస్తున్నారు.

# తెలంగాణలో రాజ్యసభ ఏకగ్రీవం!.. జాక్ పాట్ కొట్టిన కాంగ్రెస్

న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం): తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాలు ఏకగ్రీవం కానున్నాయి. ఈ స్థానాల ఎన్నిక కోసం నామినేషన్ల ప్రక్రియ కొద్ది సేపటి క్రితం ముగిసింది. మొత్తం మూడు నామినేషన్లు దాఖలయ్యాయి. కాంగ్రెస్ తరఫున అభిషేక్ సింఘ్వీ, వేం నరేందర్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేయగా స్వతంత్ర అభ్యర్థిగా సాయి అనే వ్యక్తి నామినేషన్ వేశారు. అభిషేక్ సింఘ్వీ మూడుసెట్లు, వేం నరేందర్‌రెడ్డి నాలుగు సెట్లు, సాయి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. అయితే స్వతంత్ర అభ్యర్థి 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకుండా నామినేషన్ వేయడంతో స్క్రూటినీలో అది తిరస్కరణకు గురి కానుంది. దీంతో సింఘ్వీ, వేం నరేందర్ ఏకగ్రీవం లాంఛనం కానుంది.

నేడు స్క్రూటీని: దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లోని మొత్తం 37 రాజ్యసభ స్థానాల భర్తీ కోసం నామినేషన్ల ఫిబ్రవరి 26న మొదలయ్యాయి. దాఖలైన నామినేషన్లు మార్చి 6న అధికారులు పరిశీలిస్తారు. పోటీ నుంచి తప్పుకోవాలనుకునే అభ్యర్థులకు మార్చి 9 వరకు అవకాశం ఉంది. ఏకగ్రీవం కాని పక్షంలో అవసరమైతే మార్చి 16న ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నారు.

బీఆర్‌ఎస్ దూరం: పదేళ్ల తెలంగాణలో ఏకచత్రాధిపత్యం కొనసాగించిన బీఆర్‌ఎస్ కు క్రమంగా ఎదురుగాలి వీస్తోంది. తాజా పరిణామాల నేపథ్యంలో రాజ్యసభ పోటీకి బీఆర్‌ఎస్ దూరంగా ఉంది. ఖాళీ అయిన రెండు స్థానాల్లో సురేశ్ రెడ్డి బీఆర్‌ఎస్ సిట్టింగ్ ఎంపీ కాగా తాజాగా ఇప్పుడు ఆ స్థానాన్ని గులాబీ పార్టీ కోల్పోనుంది. ముగ్గురు అభ్యర్థులు పోటీ చేస్తే కనీసం 40 ఓట్లు సాధించే అభ్యర్థులు రాజ్యసభ ఎన్నికల్లో విజయం సాధిస్తారు. 2023లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 39 మంది బీఆర్‌ఎస్ తరఫున ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. సంఖ్యా బలం లేకపోవడంతో బీఆర్‌ఎస్ పోటీ నుంచి తప్పుకుంది.

# ఇన్‌స్టా లవ్.. తల్లి బంగారం అమ్మి ప్రియుడికి గిఫ్ట్

న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం): ఓ యువతి తన కన్నతల్లి బంగారాన్ని అమ్మి ఇన్‌స్టాగ్రామ్ ప్రియుడికి ఖరీదైన ద్విచక్ర వాహనం గిఫ్ట్ గా ఇచ్చిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన యువతికి ఇన్‌స్టాగ్రామ్‌లో ఎల్లారెడ్డిపేట మండలం, రాచర్ల గొల్లపల్లికి గ్రామానికి చెందిన యువకుడితో పరిచయమైంది. ఆ ప్రియుడు నాకు ఖరీదైన వాహనం కొని ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీంతో ఆ యువతి ప్రియుడి కోరిక తీర్చడానికి నిర్ణయించుకుంది. తన దగ్గర డబ్బులు లేకపోవడంతో ఇంట్లో ఉన్న తన తల్లి బంగారాన్ని అమ్మేసి ప్రియుడికి ఖరీదైన బైక్ కొనిచ్చింది. ఇంట్లో బంగారం లేదని ఆలస్యంగా గుర్తించిన తల్లి ఎల్లారెడ్డిపేటలోని పోలీసులను ఆశ్రయించింది. ప్రస్తుతం పోలీసులు వివరాలు సేకరిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఏపీ శాసన మండలి.. టీటీడీ ఛైర్మన్ తొలగింపునకు వైసీపీ వాయిదా తీర్మానం!

న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం): ఆంధ్రప్రదేశ్ శాసన మండలి లో గత రెండు రోజులుగా వాడి వేడిగా చర్చ జరుగుతోంది. ఏపీ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా మండలి సమావేశాలు కొనసాగుతుండగా తిరుమల లడ్డూ వ్యవహారం పై చర్చకు పట్టుబట్టారు. ఈ క్రమంలో నిన్న తిరుమల లడ్డు వ్యవహారంపై వాడి వేడి చర్చ జరగ్గా ఈ రోజు టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడుని తొలగించాలని డిమాండ్ చేస్తూ మండలిలో వైసీపీ సభ్యులు వాయిదా తీర్మానం ఇచ్చారు. దీనిపై వెంటనే విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. ఈ రోజు సభ ప్రారంభం కాగానే ఆందోళన చేపట్టారు. దీంతో మండలి ఛైర్మన్ సభను వాయిదా వేశారు. అనంతరం వైసీపీ సభ్యులు ప్లకార్డులు పట్టుకుని మండలి ఛైర్మన్ పోడియం చుట్టుముట్టి నిరసన వ్యక్తం చేశారు. దీంతో సభలో అంతా గందరగోళ పరిస్థితి నెలకొంది.

# రంగుల పండుగలో రాక్షసత్వం నాలుగేళ్ల మనవడిపై వేడి నీళ్లు పోసిన మహిళ

న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం): హోలీ పండుగ రోజు సంతోషంగా రంగులు చల్లుకుంటూ ఆడుకోవాల్సిన వేళ ఓ అమానుష ఘటన వెలుగుచూసింది. మహారాష్ట్ర రాష్ట్రంలోని నాగ్‌పూర్ జిల్లాలోని కొరడీ ప్రాంతంలో ఈనెల 3వ తేదీన జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. వివరాల ప్రకారం, నాలుగేళ్ల చిన్నారి ఓం హరీశ్ వాంగే (4) హోలీ సందర్భంగా ఇంటి వద్ద సరదాగా రంగు పూయడానికి వెళ్లాడు. అయితే అదే సమయంలో అక్కడ ఉన్న ఓ మహిళ చిన్నారి మీద నిర్దాక్షిణ్యంగా వేడి నీళ్లు పోసినట్లు సమాచారం. అనూహ్యంగా జరిగిన ఈ ఘటనలో చిన్నారి తీవ్రంగా గాయపడ్డాడు. తీవ్ర గాయాలతో కేకలు వేస్తున్న బాలుడిని కుటుంబ సభ్యులు వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం నాగ్‌పూర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. వైద్యుల ప్రకారం చిన్నారి శరీరం సుమారు 18 నుంచి 20 శాతం వరకు కాలిన గాయాలు ఉన్నట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. వీడియోలో చిన్నారి కేకలు వేస్తూ కనిపించడంతో నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పండుగ రోజున అమాయక బాలుడిపై ఇలా దాడి చేయడం దారుణమని పలువురు అభిప్రాయపడుతున్నారు. ఈ ఘటనపై బాధిత కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఘటనకు గల కారణాలపై విచారణ కొనసాగుతోంది. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# ఎక్కువ మంది పిల్లల్ని కనే దంపతులకు రూ. 25 వేలు.. ప్రభుత్వం కీలక నిర్ణయం

న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం): ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కనే దంపతులకు ప్రోత్సాహకంగా ఏపీ ప్రభుత్వం రూ. 25 వేలు ఇవ్వాలని నిర్ణయించింది. ఈ మేరకు సీఎం చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో ప్రకటించారు. అంతేకాదు ఈ నగదు పురస్కారం గేమ్ ఛేంజర్ కాబోతుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీపై అసెంబ్లీలో మాట్లాడుతూ 2023 లెక్కల ప్రకారం ప్రతి సంవత్సరం రాష్ట్రంలో 6.70 లక్షల మంది పిల్లలు పుడుతున్నారని తెలిపారు. ఏప్రిల్ 1 కొత్త పాలసీ అమలు చేస్తామని తెలిపారు. పాపులేషన్ మేనేజ్ మెంట్ పాలసీ అమలు చేసిన రాష్ట్రంగా ఏపీ నిలవబోతుందని చంద్రబాబు పేర్కొన్నారు. 1.5గా ఉన్న టీఆర్‌ఎఫ్‌ను 2.1కు తీసుకెళ్లాలని, ఇద్దరి కంటే ఎక్కువ మంది పిల్లల్ని కంటే కాన్పు సమయంలో రూ. 25 వేలు ఇస్తామని సీఎం చంద్రబాబు తెలిపారు.

# ట్రంప్ సర్కార్‌కు ఎదురుదెబ్బ.. టారిఫ్‌లు వెనక్కి ఇచ్చేయాలని కోర్టు ఆదేశం

న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వానికి న్యాయస్థానంలో మరోసారి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గతంలో ప్రభుత్వం విధించిన దిగుమతి సుంకాలను సుప్రీంకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో, ఆ నిబంధనల ప్రకారం ఆయా కంపెనీల నుంచి వసూలు చేసిన మొత్తాన్ని తిరిగి చెల్లించాలని తాజాగా ఫెడరల్ కోర్టు స్పష్టం చేసింది. అయితే, ట్రంప్ ప్రభుత్వం తన వాణిజ్య విధానాల్లో భాగంగా చైనా, ఇండియా తో పాటు ఇతర దేశాల నుంచి వచ్చే దిగుమతులపై భారీగా టారిఫ్‌లను విధించింది. అయితే, ఈ సుంకాల విధింపు పద్ధతి రాజ్యాంగబద్ధంగా లేదని, సరైన విధివిధానాలు పాటించలేదని గతంలోనే అమెరికా సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. సుప్రీంకోర్టు తీర్పును ఆధారంగా చేసుకుని అనేక కంపెనీలు తాము చెల్లించిన మొత్తాన్ని వెనక్కి ఇవ్వాలని కోరుతూ న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి.

బిలియన్ డాలర్ల భారం..

ఈ ఫిర్యాదులపై విచారణ జరిపిన ఫెడరల్ కోర్టు నిబంధనలకు విరుద్ధంగా వసూలు చేసిన టారిఫ్‌లను కంపెనీలకు రీఫండ్ చేయాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. ఈ తీర్పు వల్ల అమెరికా ఖజానాపై బిలియన్ల కొద్దీ డాలర్ల భారం పడే అవకాశం ఉంది. ఓ వైపు అంతర్జాతీయంగా యుద్ధ వాతావరణం, మరోవైపు ఆర్థిక సవాళ్లు ఎదుర్కొంటున్న తరుణంలో ఈ నిధుల చెల్లింపు ట్రంప్ యంత్రాంగానికి పెద్ద చిక్కుగా మారింది. కానీ, దేశీయ పరిశ్రమలను రక్షించడానికే ఈ సుంకాలు విధించామని ప్రభుత్వం వాదించినప్పటికీ, చట్టబద్ధమైన ప్రక్రియను అనుసరించలేదన్న పాయింట్‌తో కోర్టు ఏకీభవించ లేదు. ఈ రీఫండ్ ప్రక్రియ వల్ల దేశ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆర్థిక విశ్లేషకులు భావిస్తున్నారు.

## మరోసారి అకాల వర్షాల గండం.. ఈ నెల 18 తర్వాత

# రాష్ట్రంలో భారీ వర్షాలకు అవకాశం!

న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం): చలికాలం పోయి వేసవి కాలం ప్రారంభం కావడంతో తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత కొనసాగుతోంది. ఈ క్రమంలో వాతావరణ శాఖ రాష్ట్రానికి భారీ వర్షాల అలర్ట్ జారీ చేసింది. ఈ నెల 18 లేదా 19వ తేదీ తర్వాత మరోసారి రాష్ట్రంలో అన్‌సీజనల్ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. గత నెల 23-24 తేదీల్లో కురిసిన వర్షాల కంటే ఈసారి వర్ష ప్రభావం మరింత భారీగా ఉండే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. అకాల వర్షాల సూచన ఉన్నప్పటికీ, వర్షాలు ప్రారంభమయ్యే వరకు రాష్ట్ర వ్యాప్తంగా ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని నిపుణులు స్పష్టం చేశారు.

అలాగే రాబోయే రోజుల్లో రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో గరిష్ఠంగా 40°C కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని, ముఖ్యంగా హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 36-37°C మధ్య నమోదు కావచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఎండలు ముదురుతున్న తరుణంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అదే సమయంలో రాబోయే భారీ వర్షాలకు అనుగుణంగా రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు.

# కాంగోలో ఘోర ప్రమాదం.. కొండచరియలు విరిగిపడి 200 మంది దుర్మరణం

న్యూస్ డెస్క్, 05 మార్చి (ఇది కద నిజం): కాంగో దేశంలో భారీ విషాదం చోటుచేసుకుంది. తూర్పు కాంగోలోని నార్త్ కివు ప్రావిన్స్ లో ఉన్న రుబాయా కోల్టన్ మైనింగ్ ప్రాంతంలో కొండచరియలు విరిగిపడి 200 మందికి పైగా మరణించారు. మృతుల్లో సుమారు 70 మంది చిన్న పిల్లలు ఉండటం అందరినీ కలిచివేస్తోంది. గత కొన్ని రోజులుగా ఆ ప్రాంతంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా నేల బలహీనపడిందని, దీంతో మైనింగ్ సాగుతున్న సమయంలో ఒక్కసారిగా కొండచరియలు విరిగిపడ్డాయని కాంగో మైనింగ్ శాఖ వెల్లడించింది. సుమారు 100 మీటర్ల వెడల్పున మట్టి, రాళ్లు గని కార్మికులపై పడటంతో వారు అక్కడికక్కడే సజీవ సమాధి అయ్యారు.

అయితే, ప్రస్తుతం ఈ మైనింగ్ ప్రాంతం ఎం23 తిరుగుబాటు దళాల ఆధీనంలో ఉంది. దీంతో సహాయక చర్యలు చేపట్టడం ప్రభుత్వానికి, అంతర్జాతీయ సంస్థలకు కష్టతరంగా మారింది. తిరుగుబాటు దళాలు కేవలం ఐదుగురు మాత్రమే చనిపోయారని చెబుతున్నప్పటికీ.. స్థానిక కార్మికులు మాత్రం తాము స్వయంగా 200 పైగా మృతదేహాలను వెలికితీసినట్లుగా సాక్ష్యాలు చెబుతున్నాయి. రుబాయా ప్రాంతం ప్రపంచంలోనే అత్యంత కీలకమైన కోల్టన్ నిక్షేపాలకు ప్రసిద్ధి. ప్రపంచవ్యాప్తంగా స్మార్ట్‌ఫోన్లు, ల్యాప్‌టాప్‌లు, ఎలక్ట్రిక్ వాహనాల తయారీలో వాడే కోల్టన్ ఉత్పత్తిలో 15 శాతం ఇక్కడి నుంచే లభిస్తుంది.

కాగా, ఈ ప్రాంతంలో ప్రమాదాలు జరగడం ఇదే మొదటిసారి కాదు. సరిగ్గా నెల రోజుల క్రితం జనవరిలో జరిగిన ఇలాంటి ప్రమాదంలోనే సుమారు 200 నుంచి 400 మంది మరణించారు. భద్రతా ప్రమాణాలు పాటించకుండా, తిరుగుబాటు దళాల ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ మైనింగ్ ఎంతోమంది ప్రాణాలను బలితీసుకుంటోందని మానవ హక్కుల సంఘాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.

# మూడు నెలల రేషన్ ఒకేసారి దళారుల కన్ను సన్నబియ్యంపైనే!

మొదటి పేజీ తరువాయి

డీలర్లను మచ్చిక చేసుకుంటున్న దళారులు గుట్టుగా దందా నడిపిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. రాష్ట్రంలో 1.02 కోట్ల కార్డుల ద్వారా 3.20 కోట్ల లబ్ధిదారులకు 2.02 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ జరుగుతోంది. మూడు నెలల రేషన్ ఒకేసారి ఇస్తే సుమారు 6 లక్షల మెట్రిక్ టన్నులు రేషన్?దుకాణాలకు సరఫరా చేయాలి. అయితే ఇందులో సుమారుగా 2 లక్షల మెట్రిక్ టన్నులు బ్లాక్ మార్కెట్‌లోకి వెళ్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో మూడు నెలల బియ్యం పంపిణీపై రెండు రోజుల్లో నిర్ణయం ప్రకటిస్తామని పౌర సరఫరాల శాఖ వెల్లడించింది. పంపిణీకి నిల్వలు ఏ మేరకు ఉన్నాయనే అంశంతోపాటు ఇతర సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తున్నది.

స్టాక్ భద్రపరచడం సమస్యే.. గడిచిన వానకాలంలో మూడు నెలల బియ్యం ఒకేసారి పంపిణీ చేసిప్పుడు రేషన్ డీలర్లు, లబ్ధిదారులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్టాక్ భద్రపరచడానికి సరిపడా స్థలం లేకపోవడం డీలర్లకు పెద్ద సమస్యగా మారింది. బయోమెట్రిక్ విధానంలో ఒకేసారి మూడు నెలల కోటా తీసుకోవాలంటే లబ్ధిదారులు ఈ-పోస్ యంత్రంపై మూడుసార్లు వేలిముద్రలు వేయాల్సి వస్తోంది. సర్వర్ సమస్యలు తలెత్తితే ఒక్కో కార్డు పూర్తి కావడానికి 10 నుంచి 15 నిమిషాల సమయం పట్టే అవకాశం ఉంది. దీంతో లబ్ధిదారులు రెండు వారాల పాటు రేషన్ దుకాణాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి. సాంకేతిక అడ్డంకులను అధిగమించేందుకు అధికారులు ప్రత్యేక సాఫ్ట్‌వేర్, ఇతర నిబంధనల అప్‌డేట్, ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. రవాణా ఖర్చులు తగ్గడం, హమాలీలకు పని భారం తగ్గడం వంటి సానుకూల అంశాలు ఉన్నప్పటికీ.. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక షెడ్యూల్, పంపిణీ తేదీలను ప్రకటిస్తామని పౌరసరఫరాల శాఖ పేర్కొన్నది.

అలా చేస్తే బ్లాక్ మార్కెట్‌కు చెక్.. నిబంధనలకు విరుద్ధంగా కార్డులు పొందిన ధనవంతుల కార్డులు కట్ చేస్తే బ్లాక్ మార్కెట్ దందాకు అడ్డుకట్ట వేయవచ్చని డీలర్లు భావిస్తున్నారు. వారంతా ఆరోగ్య శ్రీ, పిల్లలకు ఉపకార వేతనాలకు తప్ప రేషన్ బియ్యం తీసుకోవడం లేదు. వారికి రావాల్సిన రైస్ దళారులకు కిలో రూ. 15 చొప్పన అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. గతంలో మూడు నెలలు పంపిణీ చేసినప్పుడు భారీగా పీడీఎస్ అమ్మకాలు చేసినట్లు అధికారులు గుర్తించారు. అప్పట్లో భాగా లాభాలు పొందిన బ్రోకర్లు ఈసారి కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ పోలీసులకు చిక్కకుండా ఏకంగా ఇతర దేశాలకు తరలించేలా ప్లాన్ చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో కోటిపైగా రేషన్ కార్డులు ఉంటే ఆదాయ పన్ను, నాలుగు చక్రాల వాహనాలు, భవంతులు కలిగినవారు 8 నుంచి 9 లక్షల వరకు ఉన్నట్లు పరిశీలనలో తేలింది. వివరాలు ప్రభుత్వానికి పంపగా తొలగింపు విషయంలో స్పష్టత రాలేదు.

Registered No : APTEL/25/A0818
ఇది కద నిజం
www.edikadanijam.com

## ద్విచక్ర వాహనాల జప్తుపై బీజేపీ ఆందోళన..

# సీఎం దిష్టిబొమ్మ దహనం



ఇది కద నిజం : హైదరాబాద్‌లోని కులుసుంపుర పోలీస్ స్టేషన్ పరిధిలోని పురాణాపూల్ కూడలి వద్ద బీజేపీ నాయకులు నిరసనకు దిగారు. హోలీ పండుగ జరుపుకుని తిరిగి వస్తున్న సమయంలో సుమారు 20 మంది యువకుల ద్విచక్ర వాహనాలను కులుసుంపుర పోలీసులు జప్తు చేసి, అనంతరం విడుదల చేయడాన్ని బీజేపీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు నిరసనగా గోల్కొండ జిల్లా బీజేపీ నాయకులు పురాణాపూల్ కూడలి వద్ద ధర్నా నిర్వహించి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఉమామహేశ్వర్ సహా పలువురు బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని కులుసుంపుర పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇదే సమయంలో జియాగూడ ప్రాంతంలో ఒక ఇంటి వద్ద హోలీ ఆడుతున్న వారితో పోలీసులు దుర్భాషలాడారని బీజేపీ నేతలు ఆరోపించారు. అవసరమైతే కోర్టు మెట్లు ఎక్కుతామని గోల్కొండ జిల్లా బీజేపీ అధ్యక్షుడు ఉమామహేశ్వర్ తెలిపారు.

# ఆదర్శంగా నిలిచిన కుక్కునూరు పోలీసులు

- మరోసారి మెగా ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు
- 500 మందికి పైగా వైద్య పరీక్షల నిర్వహణ
- ప్రజల ఆరోగ్యమే మా లక్ష్యం: సీఐ రమేష్ బాబు



ఇది కద నిజం, కుక్కునూరు: శాంతి భద్రతలను కాపాడే వృత్తిలో ఉన్నప్పటికీ.. ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా పని చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు విలీన మండలాల పోలీసులు. ఇప్పటికే కుక్కునూరు, వేలేరుపాడు మండలాల్లో పలుమార్లు ఉచిత మెగా వైద్య శిబిరాలు నిర్వహించిన వారు.. తాజాగా మరోసారి ఈ కార్యక్రమంతో ముందుకు వచ్చారు. ఈ క్రమంలోనే గురువారం కుక్కునూరు మండలంలోని పెదరావిగూడెం గ్రామంలో మరో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఏలూరు జిల్లా ఎస్పీ కే ప్రతాప్ శివ కిషోర్, పోలవరం డీఎస్పీ ఎమ్ వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు కుక్కునూరు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎమ్ రమేష్ బాబు, ఎస్ఐ రాజా రెడ్డి సంయుక్తంగా ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఏలూరు ఆశ్రం హాస్పిటల్ సహకారంతో నిపుణులైన వైద్య బృందం ఈ శిబిరానికి వచ్చిన ప్రజలకు కళ్లు, కీళ్లు, కిడ్నీ, గుండె, షుగర్, బీపీ తదితర వైద్య సేవలు అందించారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతాల నుండి తరలివచ్చిన సుమారు 500 మందికి వైద్యులు పరీక్షలు నిర్వహించి, వారికి కావాల్సిన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రధానంగా ఈ క్రింది విభాగాల్లో వైద్య సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో సీఐ రమేష్ బాబు మాట్లాడుతూ.. శాంతి భద్రతల పరిరక్షణతో పాటు ప్రజల సంక్షేమం తమకు ముఖ్యం అని అన్నారు. అలాగే, భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడం ద్వారా ప్రజలకు మరింత చేరువవుతామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎస్సై రాజారెడ్డి మాట్లాడుతూ.. ప్రజలకు అన్నింటి కంటే ఆరోగ్యం అనేది ప్రతి ఒక్కరికీ ప్రధానం అని, దానిని కాపాడడం కోసం ఇదే తరహాలో మరిన్ని కార్యక్రమాలు చేస్తామని తెలిపారు. ఈ వైద్య శిబిరంలో పోలీస్ సిబ్బంది, ఆశ్రం ఆస్పత్రి వైద్య బృందం, స్థానికులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ రథాన్ని ప్రారంభించిన కూటమి నాయకులు



ఇది కద నిజం, కుక్కునూరు: ప్లాస్టిక్ వ్యర్థాల సమర్థ నిర్వహణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన 'స్వచ్ఛ రథం' వాహనాన్ని కుక్కునూరు మండల కేంద్రంలో అధికారులతో కలిసి కూటమి నాయకులు వైభవంగా ప్రారంభించారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కుక్కునూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి నాగేశ్వర్రావు, జనసేన పార్టీ అధ్యక్షుడు ములిశెట్టి యుగంధర్ పచ్చజెండాను ఊపి ఈ వాహనాన్ని లాంఛనంగా మొదలు పెట్టారు. ఈ స్వచ్ఛ రథం 'తుక్కు ఇవ్వండిడ సరకులు తీసుకోండి' అనే నినాదంతో ఈ వాహనం ఇంటింటికీ వెళ్లి ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించి, వాటికి బదులుగా నిత్యావసర సరుకులు అందజేస్తుంది. సేకరించిన వ్యర్థాలను రీసైక్లింగ్ చేసి పర్యావరణ పరిరక్షణకు కృషి చేస్తామని కుక్కునూరు ఎంపీడీవో వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కుక్కునూరు ఉపసర్పంచ్ పిచ్చుక రాజు, ధార్మిక సెల్ జిల్లా కో కన్వీనర్ వాడపల్లి లక్ష్మణచార్యులు, బొల్లు కృష్ణ, జనసేన ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ, ఆవుల శ్రీనివాస్, సీతారామయ్య, గంధం నాగరాజు, తోట కృష్ణ, లక్షణ స్వామి, ప్రభాకర్, మణికంఠ, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'అంతర్జాతీయ మహిళా దినోత్సవ' క్రీడా పోస్టర్ ఆవిష్కరణ



ఇది కద నిజం ,హైదరాబాద్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం (మార్చి 8) పురస్కరించుకుని నిర్వహించ తలపెట్టిన క్రీడా పోటీలకు సంబంధించిన ప్రత్యేక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నందకిశోర్ గోకుల్ (ఛ్రూ) మాట్లాడుతూ కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 'మేరా యువ భారత్' - హైదరాబాద్ విభాగం ఈ వేడుకలను నిర్వహిస్తోందని తెలిపారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, ఖేలో ఇండియా మరియు జిల్లా క్రీడల అథారిటీ సంయుక్త భాగస్వామ్యంతో "2026: స్పోర్ట్స్ & సెలబ్రేషన్" అనే థీమ్‌తో ఈ కార్యక్రమాలు జరగనున్నాయని ఆయన పేర్కొన్నారు. మార్చి 8వ తేదీ ఉదయం 7:00 గంటలకు సికింద్రాబాద్‌లోని జిమ్ఖానా గ్రౌండ్స్‌లో పరుగు పందాలను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలను మూడు వయస్సు విభాగాల్లో (13 ఏళ్ల లోపు, 13-18 ఏళ్ల మధ్య, మరియు 18 ఏళ్ల పైబడిన వారు) నిర్వహిస్తున్నామని, అథ్లెటిక్స్ విభాగంలో 100 మీటర్లు, 200 మీటర్లు మరియు 400 మీటర్ల పరుగు పందాలు ఉంటాయని వివరించారు. కేవలం పరుగు పందాలే కాకుండా, పాల్గొనే వారందరికీ తమ సృజనాత్మకతను చాటుకోవడానికి వివిధ ఈవెంట్లలో పాల్గొనే అవకాశం కూడా ఉంటుందని ఆయన చెప్పారు. ఫిట్ ఇండియా లక్ష్యంతో, మహిళల్లో క్రీడా చైతన్యం తీసుకురావడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని, నగరంలోని మహిళలు మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ వేడుకలను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కుశబూ గుప్త ( District youth officer/ my bharat kendra) జూ.మనోజ్ రెడ్డి (Boling Coach) నిరీషన్ రెడ్డి ( Khelo india kabadi Coach), సునాద్ (Athletes coach),తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి అండగా అల్లం బాలకిషోర్ రెడ్డి



గీసుగొండ, 05 మార్చి (ఇది కద నిజం): ఊకల్ (హ) గ్రామానికి చెందిన వికలాంగుడు మండల కుమార్‌కు ప్రముఖ దాత అల్లం బాలకిషోర్ రెడ్డి రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. శారీరక వైకల్యంతో ఇబ్బందులు పడుతున్న ఆయన పరిస్థితిని తెలుసుకుని వెంటనే స్పందించి ఈ సాయం చేశారు. కష్టాల్లో ఉన్నవారికి ఎప్పుడూ అండగా నిలిచే బాలకిషోర్ రెడ్డి సేవా భావాన్ని గ్రామస్తులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మనుగొండ ఉపసర్పంచ్ ఏంబాడీ సాంబరాజ్యం శంకర్, మాదాసి రాంబాబు, తుప్పరీ వికాస్, చాపర్తి కనకయ్య, ఏంబాడీ మధు, శంకర్, ఎండి. జావిద్ తదితరులు పాల్గొన్నారు. అల్లం బాలకిషోర్ రెడ్డి యువసేన ఆధ్వర్యంలో సహాయం అందజేశారు.

## ఘనంగా సింగిరెడ్డి దంపతుల గృహప్రవేశం

### పిల్లల పంచకట్టు వేడుకల్లో బంధుమిత్రుల సందడి



గీసుకొండ, 05 మార్చి (ఇది కద నిజం): గంగదేవిపల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి తరణి-నవీన్ కుమార్ దంపతుల నూతన గృహప్రవేశం కార్యక్రమం, వారి ఇద్దరు కుమారుల పంచకట్టు వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బంధుమిత్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై దంపతులను, చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ పారిశ్రామికవేత్త, పేదల పెన్నిధిగా పేరుగాంచిన అల్లం బాలకిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. నూతన గృహంలో అడుగుపెడుతున్న వారికి అభినందనలు తెలియజేసి, చిన్నారులను ఆశీర్వదిస్తూ కానుకలను అందజేశారు. ఈ వేడుకల్లో గీసుకొండ గ్రామ సర్పంచ్ వీరగోని రాజ్ కుమార్, మాజీ సర్పంచ్ మల్లారెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు కక్కెర్ల సురేష్, వడిదల శ్రీధర్, గోనె కరుణాకర్, మేడిద కృష్ణ, గోనె వినయ్ కుమార్, సల్ల రాజు, రాజు, శ్రీనివాస్, రాంబాబు, బొంద్యాలు, రవి, తిరుపతి, అశోక్, కిషన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎన్.ఎస్.ఎస్.స్పెషల్ క్యాంప్ కు హాజరు అయిన జిల్లా కో ఆర్డినేటర్ మరసకట్ల.అనిల్







గార్ల, 05 మార్చి (ఇది కద నిజం): ప్రభుత్వ డిగ్రీ కళాశాల గార్ల ఆధ్వర్యంలో నామలపాడు గ్రామంలో నిర్వహిస్తున్న స్పెషల్ క్యాంపుకు హాజరైన ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ మాట్లాడుతూ 7రోజుల క్యాంప్ ఎంతో అద్భుతంగా పనిచేస్తున్న వాలంటీర్ లని ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి దశనుంచే సేవ కార్యక్రమం లు అలవాటు చేసుకుంటే భవిష్యత్తు లో చక్కని ప్రతిభ , ఉన్నత లక్ష్యాలను అధిరోహించటానికి ఈ క్యాంప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది,అని అన్నారు, అనంతరం అనిల్ కుమార్ ను శాలువ తో సత్కరించిన కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక బృందం, యన్. ఎస్. ఎస్. వాలంటీర్ లు .

# గుర్తుతెలియని వ్యక్తి మృతి




సూర్యాపేట, 05 మార్చి (ఇది కద నిజం): ఒక గుర్తు తెలియని వ్యక్తి వయసు సుమారు 30- 35 సశీ. రాల మధ్యలో ఉంటుంది.. బుధవారం మధ్యాహ్నము సమయమున, సూర్యాపేట పట్టణము లోని సుందరయ్య నగర్, ప్రాంతములో వ్యవసాయ భూమిలో గల వేప చెట్టుకు చీరతో ఉరివేసుకొని చనిపోయి ఉన్నాడు.అతని పై బ్లు రంగు డబ్బాల నిండు చేతుల చొక్కా, ఎరుపు రంగు గల లోయర్ ప్యాంట్ కలవు.ఇట్టి వ్యక్తి గురించి ఎవరికైనా సమాచారం తెలిచినచో, సూర్యాపేట పట్టణ పోలీస్ వారికి తెలియపరచగలరు.

## వేంకు రాజ్యసభ సీటు కాంగ్రెస్ శ్రేణుల హర్షం



ఇనుగుర్తి, 05 మార్చి (ఇది కద నిజం): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్ రెడ్డి కి రాజ్యసభ సీటు ఖరారు పట్ల ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి సంబరాలు చేశారు. ఇనుగుర్తి రామ సర్పంచ్ తమ్మడపల్లి కుమార్, ఉప సర్పంచ్ సత్తూరి యాదగిరి, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బైరు అశోక్ గౌడ్,చిన్నాల కట్టయ్య, దిశా కమిటీ మెంబర్ బుజ్జునూరి బాబురావు, చిన్న నాగారం గ్రామ ఉపసర్పంచ్ తుమ్మనపల్లి సతీష్, చెడుపాక యాకన్న, రాజేందర్ రెడ్డి,కదిర జగన్ తదితరులు పాల్గొన్నారు.



# సినిమా న్యూస్



## ఉగాదికే 'ఉస్తాద్' ఊచకోత




మెగా అభిమానులు ఎంతగానో ఎదురుచూస్తున్న 'ఉస్తాద్ భగత్ సింగ్' బాక్సాఫీస్ వద్ద సందడి చేసేందుక రెడీ అవుతోంది. గతంలో ప్రకటించిన విడుదల తేదీ కంటే ముందే ఈ సినిమా థియేటర్లలోకి రాబోతోంది. ఈ చిత్రాన్ని ఉగాది పండుగ సందర్భంగా ఈనెల 19న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేయాలని నిర్మాతలు నిర్ణయించారు. వాస్తవానికి ఈనెల 26న విడుదల చేయాలని చిత్ర యూనిట్ తొలుత భావించింది. అందుకు తగినట్లుగానే 'ఈ ఉగాదికి ఉస్తాద్ ఊచకోత' అంటూ విడుదల చేసిన స్పెషల్ పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ మాస్ లుక్ సోషల్ మీడియాను సైతం షేక్ చేస్తోంది

కాగా, ఈ భారీ యాక్షన్ ఎంటర్టైనర్‌లో పవన్ సరసన టాలీవుడ్ సెన్సేషన్ శ్రీలీల, రాశీఖన్నా కథానాయికలుగా నటిస్తున్నారు. 'గబ్బర్ సింగ్' లాంటి మాస్ హిట్ తర్వాత పవన్ కళ్యాణ్ – హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. మరోవైపు దేవి శ్రీ ప్రసాద్ అందించిన మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ఉస్తాద్ భగత్ సింగ్‌కు స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తాయని మూవీ టీమ్ చెబుతోంది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రం పవన్ కళ్యాణ్‌ను ఒక పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్ పాత్రలో చూపించబోతోంది. ఈ ముందస్తు విడుదల నిర్ణయంతో థియేటర్ల వద్ద ఉగాది పండుగ ముందే రానుందని పవర్‌స్టార్ అభిమానులు పండగ చేసుకుంటున్నారు.


## మెగా 158 స్టార్ట్ అయ్యేది అప్పుడే




'మన శంకర వరప్రసాద్ గారు' చిత్రంతో సంక్రాంతికి సాలిడ్ హిట్ అందుకున్న మెగాస్టార్ చిరంజీవి.. తన విజయోత్సాహాన్ని ఏమాత్రం తగ్గనివ్వకుండా తన తదుపరి ప్రాజెక్టు కోసం సిద్ధం అయ్యాడు. దీని కోసం టాలీవుడ్ మాస్ డైరెక్టర్ బాబీ కొల్లితో చేతులు కలిపాడు. వీరిద్దరి కాంబినేషన్‌లో వస్తున్న ప్రాజెక్టుపై ఇప్పటికే పలు ఇంట్రెస్టింగ్ వార్తలు నెట్టింట వైరల్ కాగా.. తాజాగా మరో సాలిడ్ అప్డేట్ వచ్చింది. బాబీ కొల్లి, మెగాస్టార్ చిరంజీవి కాంబినేషన్‌లో వస్తున్న 'మెగా 158' కు సంబంధించిన పూజా కార్యక్రమాలు మార్చి 14న జరగబోతున్నట్లు ఫిలిమ్ వర్గాల నుంచి సమాచారం. యాక్షన్ ఎంటర్టైనర్‌గా రాబోతున్న ఈ చిత్రం చివరి స్క్రిప్ట్ లాక్ చేయబడినట్లు టాక్. కెవిఎన్ ప్రొడక్షన్స్ నిర్మిస్తున్న ఈ మూవీకి సంబంధించిన నటీనటులు అండ్ సిబ్బంది వివరాలను త్వరలో అధికారికంగా ప్రకటిస్తారు.



## హాలీవుడ్ రేంజ్‌లో 'వృషకర్మ' గ్లింప్స్




యువసామ్రాట్ నాగచైతన్య తన కెరీర్‌లో ఎన్నడూ చూడని ఒక విభిన్నమైన జోనర్‌లోకి అడుగుపెడుతున్నారు. 'విరూపాక్ష' వంటి బ్లాక్ బస్టర్ అందించిన కార్తీక్ దండు దర్శకత్వంలో రూపొందుతున్న భారీ మిథికల్ థ్రిల్లర్ 'వృషకర్మ'. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్ర, సుకుమార్ రైటింగ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా ఫస్ట్ గ్లింప్స్ తాజాగా విడుదలై సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. కేవలం రెండు నిమిషాల నిడివి ఉన్న ఈ వీడియోలో దర్శకుడు కార్తీక్ దండు ఒక భయంకరమైన సూపర్ నేచురల్ ప్రపంచాన్ని కళ్లకు కట్టారు.

గ్లింప్స్ ప్రారంభంలోనే ఒక దుష్టశక్తి ఒక డ్రాయింగ్‌ను గీస్తూ ఉండటం, అకస్మాత్తుగా ఆ డ్రాయింగ్ నుంచి ఒక గబ్బిలం ఆకారంలో ఉన్న శక్తి బయటకు వచ్చి ఒక వ్యక్తి తల నుంచి దూసుకుపోతూ అతన్ని చంపేయడం వంటి దృశ్యాలు మైండ్ బ్లోయింగ్ అనిపిస్తున్నాయి.. 'దుష్టశక్తులు మేల్కొన్నప్పుడు.. విధి ఒక 'వృషకర్మ'ను ఎంచుకుంటుంది' అంటూ వచ్చే వాయిస్ ఓవర్ సినిమా థీమ్‌ను స్పష్టం చేస్తోంది. చివర్లో నాగచైతన్య ఎంట్రీ మాత్రం నెక్స్ట్ లెవల్‌లో ఉంది. రఫ్ అండ్ ఇంటెన్స్ లుక్‌లో చైతూ మాస్ ట్రాన్స్‌ఫర్మేషన్ ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పించేలా ఉంది.

ఈ సినిమా మేకింగ్ వాల్యూస్ చూస్తుంటే ఏదో హాలీవుడ్ సినిమా చూస్తున్న అనుభూతి కలుగుతోంది. అజనీష్ లోక్‌నాథ్ అందించిన హారర్ అండ్ థ్రిల్లింగ్ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ ప్రతి ఫ్రేమ్‌ను ఎలివేట్ చేసింది. రాహుల్ హెరియన్ సినిమాటోగ్రఫీ, శ్రీ నాగేంద్ర టాంగల ప్రొడక్షన్ డిజైన్ ఈ విజువల్ వండర్‌కు ప్రాణం పోశాయి. స్పర్ష్ శ్రీవాస్తవ విలన్ పాత్రలో భయంకరంగా కనిపిస్తుండగా, హీరోయిన్ మీనాక్షి చౌదరి, జయరామ్ కూడా గ్లింప్స్‌లో మెరిశారు. మొత్తానికి 'వృషకర్మ' గ్లింప్స్ సినిమాపై అంచనాలను ఒక్కసారిగా ఆకాశానికి తీసుకెళ్లింది.

## నటీమణులందరూ ఒక్కటిగా నిలబడాలి

హీరోయిన్స్‌పై అసభ్యకర ఫోటోగ్రఫీ ఇప్పుడు ఫిలిమ్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. తాజాగా దీనిపై హీరోయిన్ ఆషికా రంగనాథ్ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చింది. పబ్లిక్ ఈవెంట్స్ లేదా సినిమా కార్యక్రమాల్లో పాల్గొనే హీరోయిన్స్‌ను కొంత మంది ఫోటోగ్రాఫర్లు, కెమెరామెన్‌లు ప్రొఫెషనల్ దృష్టితో కాకుండా, వారి ప్రైవేట్ భాగాలను జూమ్ చేసి అసభ్యకరంగా ఫోటోలు తీస్తున్నారని ఆషికా అసహనం వ్యక్తం చేస్తూ.. సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టింది. "మా శరీరాలపై ఫోకస్ పెట్టడం మాకు అగౌరవంగా అనిపిస్తుంది. ప్రొఫెషనలిజం, గౌరవంతో ఫోటోలు తీస్తే బాగుంటుంది. ఇకపై ఇలాంటి వాటిని సహించం. మా ఆత్మగౌరవానికి ఇది సంబంధించిందని గుర్తుంచుకోండి. దీనిపై మహిళా నటీమణులు ఒక్కటిగా నిలబడాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ సమస్య నా వ్యక్తిగత సమస్య కాదు.. దీనికి అందరి సంఘీభావం ఉండాలి" అని తెలిపింది. ఈ పోస్ట్‌ను 'కాంతార' హీరోయిన్ సప్తమి గౌడ కూడా షేర్ చేసింది. ఇప్పుడు రీసెంట్‌గా దీనిపై తను కూడా తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నట్లు రుక్మిణి వసంత్ కూడా సీరియస్‌గా స్పందించింది. దీంతో సినీ పరిశ్రమలో మహిళా నటీనటుల గౌరవానికి సంబంధించిన సమస్యపై కొత్త చర్చకు దారి తీస్తున్నాయి.

## లైలా మజ్ను సీక్వెల్‌లో 'ధురంధర్' భామ



ఇటీవల విడుదలైన 'యుఫోరియా' చిత్రంలో చైత్రగా నటించి మెప్పించిన సారా అర్జున్, ఇప్పుడు బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ ఇంతియాజ్ అలీ కళ్లలో పడింది. బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకున్న 'ధురంధర్'తో హీరోయిన్‌గా పరిచయమైన సారా, తన క్యూట్ లుక్స్‌తో పర్ఫార్మెన్స్‌తో యూత్‌లో మంచి క్రేజ్ సంపాదించుకుంది. తాజా సమాచారం ప్రకారం, ఇంతియాజ్ అలీ తదుపరి ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ 'హీర్ రంఝా'లో సారా అర్జున్‌ను కథానాయికగా ఎంపిక చేసే ఆలోచనలో ఉన్నట్లు తెలుస్తోంది.

గతంలో తృప్తి దిమ్రీ, అవినాష్ తివారీ జంటగా వచ్చిన 'లైలా మజ్ను' చిత్రానికి సీక్వెల్‌గా ఈ 'హీర్ రంఝా'ను రూపొందిస్తున్నారు. ప్రేమికుల రోజు సందర్భంగా ఈ ప్రాజెక్ట్‌ను ప్రకటించిన ఇంతియాజ్ అలీ, ఒక కొత్త జోడీతో ఈ ఎపిక్ లవ్ స్టోరీని తెరకెక్కించాలని ప్లాన్ చేస్తున్నారు. ప్రస్తుతం సారా అర్జున్‌తో చిత్రబృందం చర్చలు జరుపుతున్నట్లు బాలీవుడ్ వర్గాల సమాచారం. ఒకవేళ సారా ఈ ప్రాజెక్టుకు గ్రీన్ సిగ్నల్ ఇస్తే, హిందీలో ఆమె కెరీర్‌కు ఇది పెద్ద ప్లస్ అవుతుంది. మరోవైపు సారా అర్జున్ నటించిన 'ధురంధర్ 2' కూడా విడుదలకు సిద్ధమవుతోంది. మొదటి భాగం సృష్టించిన ఇంపాక్ట్ వల్ల సీక్వెల్ పై భారీ అంచనాలు ఉన్నాయి. అటు సౌత్‌లో ప్రాజెక్టులు చేస్తూనే, ఇటు నార్త్‌లో ఇంతియాజ్ అలీ వంటి లెజెండరీ డైరెక్టర్‌తో పనిచేసే అవకాశం రావడం సారా అదృష్టమనే చెప్పాలి. ఈ క్రేజీ కాంబినేషన్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది.